


'అమ్మ ఒడికి' అడ్డంకులా...!

• నిబంధనలతో బెంబేలు • 50వేల మంది అనర్హులా..?



ప్రజాశక్తి - తిరుపతి

'అమ్మ ఒడి' పథకంపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంటుంది. అడ్డగోలు నిబంధనలతో అర్హులను అనర్హులుగా ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలో అమ్మ ఒడి నిధులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జమ చేయనున్నారు. తిరుపతి జిల్లాలో 1,68,000 మంది విద్యార్థులకు 15వేల రూపాయలు చొప్పున లబ్ధి చేకూరనుంది. తొలి ఏడాది 15వేలు, రెండోసారి 14వేలు, మూడోసారి 13 వేలు జమ చేసిన ప్రభుత్వం ఈ ఏడాది 13 ఇవ్వాలని తొలితగా భావించినా ఆఖరి నిమిషంలో 15వేల చొప్పున తల్లిదండ్రుల ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది.

అయితే గత ఏడాది వరకు సొమ్ములు అందుకున్న వారిలో ఈ సంవత్సరం అనర్హులుగా పరిగణించబడుటం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తోంది. అలాగే విద్యార్థి, తల్లి ఒకే మ్యాపింగ్‌లో ఉండాలని, పిల్లలకు ఇకెవైసి అప్డేట్ చేయించుకోవాలని నిబంధనలు విధించారు. ప్రస్తుతం ఆయా సచివాలయాలు పరిధిలో వాలంటీర్లు తల్లులకు ఇకెవైసి ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాంకేతిక కారణాలతో యాప్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఇంకా అనేకమంది తల్లుల ఇకెవైసి నేటికీ పూర్తి కాలేదు. బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ లింక్ అయిందో లేదో చెక్ చేసుకోవాలి. ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్ లింక్‌చేయించు కోవాలి. బ్యాంకులో అమౌంట్ గాని లేకపోతే కొంత అమౌంట్ వేసి ఉండాలని అధికా రులు తెలిపారు. ప్రభుత్వ తల్లిదండ్రులు ఉద్యోగి, ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి జగనన్న అమ్మఒడి వర్తిం చదని. నిబంధనలు చెబుతున్నాయి. అయితే చాలా మందికి విద్యుత్తు, భూమి, ప్రభుత్వ ఉద్యోగం, ఆదాయ పన్ను వంటివి తప్పుగా నమోదవడంతో కొందరు అమ్మఒడికి దూరమవుతుడటం గమనార్హం. కరెంట్ బిల్లు 300 యూనిట్లు కన్నా తక్కువగా ఉండాలని ప్రభుత్వం ప్రధానంగా నిబంధన విధించింది. ఈ ఏడాది మార్చి నుంచి అధిక ఉష్ణోగ్ర తలు నమోదయ్యాయి. ప్రతి రోజూ 18 గంటల పైనే ఫ్యాన్లు, కూలర్లు తిరుగుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిన్నచిన్న గహాలకు సైతం వేలాది రూపాయల బిల్లు వచ్చింది. దీంతో 50 వేల మందికి పైగా ఈ ఏడాది అమ్మఒడి నిలిచిపోనున్నట్లు తెలుస్తోంది.

మాకు ఇల్లే లేదు

నా కూతురు ఇందులేఖ తొమ్మిదో తరగతి పూర్తి చేసి పదవ తరగతిలో ఇప్పుడే చేరింది. మంగళం ప్రాంతంలోని ఓ పాఠశాలలో చదువుతోంది. మాకు సొంత ఇల్లే లేదు. బాడుగ ఇంట్లో ఉంటున్నా. అయినా మా ఆయన పేరుతో మూడు విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని చూపుతూ అమ్మఒడి అర్హుల జాబితా నుంచి మా పాప పేరు తొలగించారు. మా బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. ఇదేంటని ప్రశ్నిస్తే సమాధానం చెప్పే పరిస్థితి కనిపించడం లేదు **- ఓ తల్లి, బిటిఆర్ కాలనీ**

అమ్మఒడి అందరికీ ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి డబ్బులు అందరికీ ఇవ్వకుండా కోతలు విధించడం సరికాదు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చినా, నాలుగు చక్రాల వాహనం ఉన్నా అమ్మఒడి ఇవ్వడం లేదు. ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉంటే ఒక్కరికే ఇస్తున్నారు. ఒకే కుటుంబంలో పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివితే పాఠశాలలో చదివే వారికి మాత్రమే ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులందరికీ అమ్మ ఒడి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.

- మాధవ్ కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ,తిరుపతి జిల్లా.

చడీచప్పుడు లేకుండా 'షాక్'



- విద్యుత్ సంస్థల విచ్చలవిడి దోపిడి
- ప్రతి ఇంటిపై రెండుమూడు రెట్లు భారం
- ఆస్తులు అమ్ముకోవాల్సిందే అంటూ గుర్రు



తిరుపతిలో విద్యుత్ ఛార్జీల పెంపుపై ఇంటింటి సర్వేలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-తిరుపతి సిటి

అధికారపార్టీ ప్రజలపై మరోసారి విద్యుత్ బారాన్ని మోపింది. విద్యుత్ సంస్థల ద్వారా చడీచప్పుడు లేకుండా అరియర్ చార్జీల పేరుతో విద్యుత్ బిల్లులను రెండు మూడు రెట్లు పెంచి విచ్చలవిడి దోపిడికి తెరలేపింది. చడీ చప్పుడు లేకుండానే... కనీస సమాచారం కూడా ఇవ్వకుండానే భారీ స్థాయిలో బారం మోపి, ప్రజల జేబులకు చిల్లులు వేస్తోంది. విద్యుత్ సంస్థలను అదుపు చేయాల్సిన విద్యుత్ నియంత్రణ మండలి చోద్యం చూస్తూ... డిస్కం తీరు సరైనదే అనేలా వ్యవహరించడం గమనార్హం.

తిరుపతి నగరంలోని సుందరయ్యనగర్‌లో లక్ష్మీ అనే మహిళా ఓ చిన్న ఇంటిలో కాపురం ఉంటోంది. స్థానికంగా బట్టలు ఇస్త్రీ చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఓ తోపుడు బండిలో బొగ్గు ఇస్త్రీ పెట్టిని నమ్ముకుని రోజుకు 200, 300 సంపాదిస్తూ జీవనం గడుపుతోంది. ప్రతి రోజూ ఉదయాన్నే 6 గంటలకు ఇంటి నుంచి వెళ్లి రాత్రి 10 గంటలకు ఇంటికి వస్తోంది. రాత్రి కేవలం 8 గంటలు మాత్రమే ఇంటిలో ఉంటుంది. అది కూడా నిద్రపోవడానికి మాత్రమే. ఆ ఇంటిలో ఒక లైటు, ఫ్యాన్ మాత్రమే ఉన్నాయి. ప్రతి నెల ఆమెకు 150 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చేది. మే నెలలో ఏకంగా రూ.1028 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చింది. సుమారు ఏడు రెట్లకుపైగా బారం వేశారు. సంపాదన మొత్తం విద్యుత్ బిల్లుకే వెచ్చించాల్సిన పరిస్థితి. ఇది ఆమె ఒకరి పరిస్థితే కాదు. పట్టుమని పది అడుగుల విస్తర్ణం కూడా లేని చిన్నగదికి రూ.1200 విద్యుత్ బిల్లులు వేయడం శోచనీయం. సుందరయ్య నగర్‌లోని డోర్ నెంబరు 19.6.42 గల చిన్న ఇంటిలో మల్లికార్జున తన కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. గతంలో ఈ ఇంటికి 350 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చేది. ఈ నెల 1258 రూపాయలు రావడం గమనార్హం. లలిత అనే ఆమె నివశించి రేకుల షెడ్‌లో ఒక ఫ్యాన్, లైటు, టివి మాత్రమే ఉన్నాయి, దీనికి నెలకు 300 రూపాయలు మించకుండా బిల్లు వచ్చేది. ఈ నెల ఏకంగా 800 రూపాయలు వేశారు. ఇలా ఒకటి, రెండు కాదు. కాలనీలోని అన్ని ఇళ్లకు గతంతో పోల్చితో రెండు నుంచి మూడు రెట్లు అధికంగా మే నెల విద్యుత్ బిల్లుల రావడం విడ్డూరం. రేణిగుంట మండలం కృష్ణాపురం నివాసం ఉండే నాగరాజుకు నెలకు రూ.300 విద్యుత్ బిల్లు వచ్చేది. మే నెలలో రూ.1126 రావడం గమనార్హం. ఇలా ఒక ఏరియా, ప్రాంతంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఉంటున్న అన్ని ఇళ్లకు ఇదే విధంగా విద్యుత్ బిల్లు వచ్చాయి. 2015 నుంచి 19 వరకు వాడిని విద్యుత్ బిల్లులకు సైతం అదనపు చార్జీల పేరుతో అరియర్స్ అంటూ రెండు నుంచి మూడు రెట్లు చార్జీలు పెంచడం శోచనీయం. వేసవి కాలం కావడంతో అధిక మోతాదులో విద్యుత్ వినియోగించి ఉంటాం అందుకే చార్జీలు పెరిగాయని వినియోగదారులు బావిస్తారనే ఉద్దేశంతో చడీచప్పుడు లేకుండా విద్యుత్ సంస్థలు ఈ విధంగా బారాలు మోపాయి. వినియోగదారులు తమ ఆవేదన ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. బియ్యం, నిత్యవసర వస్తువులు లేకపోయిన ఓ పూట ఉండగలరు, విద్యుత్ అనేది అనునిత్యం ప్రజలకు అత్యంత అవసమైంది. ఈ నేపథ్యంలో విద్యుత్ సంస్థలు ఎంత బారాలు వేసిన, తప్పని సరి పరిస్థితులో చెల్లిస్తారని డిస్కంల ధీమా. ఈ విద్యుత్ బారాలపై సిపిఎం, వామపక్షాలు స్పందించి ఇంటింట విద్యుత్ బిల్లుల సర్వే చేపట్టడంతో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ సంస్థలు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి, వినియోగదారులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట



ప్రజాశక్తి-గూడూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తిరుపతి జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్ట ణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జగనన్న అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి, ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు, ప్రజాప్రతి నిధులు పాల్గొనున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అనేక నూతన సంస్కరణలు అమలుచేస్తూ, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ విద్య సంవత్సరంలో డిజిటల్ ద్వారా విద్యను బోధించేందుకచు ఎంపికైన పలు పాఠశాలలకు పరికరాలను పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



ఈ ఉద్యోగం మాకొద్దు..!

- 'ఒత్తిడి' భరించలేకే అంటున్న బాధితులు
- సచివాలయాల్లో 200 మంది రాజీనామా..?

లక్షల జీతాలిచ్చే కొలువులను కాదని సచివాలయ ఉద్యోగాలకు పరుగులు పెట్టారు. ఉద్యోగం చేరితే దశ తిరుగుతుందని అనుకున్నారు. నాలుగేళ్లు తిరగకముందే పెద్దతప్పుచేశామని తెలుసుకుని పాత ప్రవేట్ ఉద్యోగాలు వెతుక్కుంటు పక్క రాష్ట్రాల బాట పట్టారు. మానసిక వేదనతో ప్రభుత్వ ఉద్యోగాలు వద్దు బాబోయ్ అంటూ రాజీనామా చేయడమే కాకుండ, మరికొందరు వారి స్వంత ఊళ్లకు పయన మవుతున్నారు.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్


'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయాలి' అని నిరుద్యోగులు నిత్యం ఆందోళనలు చేస్తూనే ఉన్నారు.. అయితే ఎక్కడా లేని విధంగా నూతనంగా జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'సచివాలయ' వ్యవస్థలో ఉద్యోగాలు పొందిన కొంతమంది 'ఈ ఉద్యోగం మాకొద్దు బాబోయ్' అంటూ రాజీనామాలు చేస్తున్నారని సమాచారం. సొంత జిల్లాలో ఉద్యోగాలను ఎందుకు వద్దంటున్నారు అని బాధితులను అడగ్గా 'బెంగుళూరు, చెన్నయ్‌లలో లక్షల్లో వేతనాలు తీస్తున్న తాము ఐటి ఉద్యోగాలు వదులుకుని వచ్చామని, సొంత జిల్లాలో ఉండి పనులు చేసుకోవచ్చని జీతం తక్కువైనా వచ్చామని, అయితే రోజుకు 20 సేవలను అందించాలి' అని తమపై తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నారని వారు వాపోతున్నారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే 200 మందిపైనే రాజీనామా చేసేసి తాము గతంలో చేసిన ప్రైవేట్ ఉద్యోగాల బాట పట్టారని సమాచారం.

అధికారంలోకి వచ్చీ రాగానే యువతకు పెద్ద పీట వేస్తున్నామని ప్రకటించుకున్న ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను తొలుత రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. తీరాచూస్తే అన్ని పనులు వాలంటీర్ల చేత చేయిస్తున్నారు. కేవలం రూ5వేలు ఇస్తున్నారు. 2019లో గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగాలకు ఆగస్టులో నోటిఫికేషన్ ఇచ్చి యువతకు గాలం వేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు అనగానే ఆశపడ్డ అందరు తాము చేస్తున్న ఉద్యోగాలు వదిలేని వీటికి దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.34లక్షలమంది ఉద్యోగాల్లో చేరారు. రోజురోజుకు పనిఒత్తిడి, మానసిక వేధింపులు, జాబ్ రెగ్యులరైజేషన్ అవలంబించిన వ్యవహారం ఇలా ఒక్కొక్కటిగా పభుత్వం తీరుతో సచివాలయ ఉద్యోగులు నలిగిపోయారు. తిరుపతి జిల్లాలో దాదాపు మండలానికి 5-10 చొప్పున జిల్లావ్యాప్తంగా ఇప్పటికే 200 మంది ఉద్యోగాలు వదిలేశారని తెలుస్తోంది.

రోజుకు 20సర్వీసులు చేయాల్సిందే

ప్రభుత్వ ఉద్యోగాలు వదిలి వెళ్లి పోతున్నవారి వివరాలు బయటకు రానీకుండ సంబందింత పైస్థాయి ఉద్యోగులు తొక్కిపెడుతున్నారు. ఏటా అధికారిక ఉత్తర్వులతో సంబంధం లేకుండా కొత్త విధానాలు అమలు చేస్తోంది.కొన్నాళ్ల క్రితం సర్వీసులపై ఒతిళ్లు తగ్గించినట్టే తగ్గించి మూడునెలలు నుంచి ప్రభుత్వం మళ్లీ జోరుపెంచింది. గతంలో రోజుకు 10సర్వీసులు తగ్గకుండా పనిచేయాలని లక్ష్యం పెట్టిన ప్రభుత్వం ఇపుడు ఏకంగా 20సర్వీసులు చేయాల్సిందేనని చెబుతోంది. ఉద్యోగులకు ఉండే లాగిన్ ద్వారా విద్యుత్‌బిల్లులు, పెన్షన్, మ్యుటేషన్, రైతుకార్డులు ఇలా ప్రతి సర్వీసుపై లక్ష్యాన్ని విధిస్తోంది. స్థానికంగా ఇంటర్నెట్, స్టేషనరీ, కంప్యూటర్స్ ఇతరత్రా సౌకర్యాలు ఏళ్ల తరబడి లేని, ఉన్నా పనిచేయని కార్యాలయాలు ఉన్నట్లు సమాచారం. అయితే సౌకర్యాలు లేకనే సర్వీసులు ,కలెక్షన్లు లక్ష్యం మాత్రం వందశాతం జరిగి తీరాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈక్రమంలో సచివాలయాలన్నింటిలో ఉద్యోగులు తమ సొంత ఖర్చులతో కార్యాలయం నిర్వహణ భారాన్ని మోస్తున్నారు. ప్రతిరోజూ వచ్చే కలెక్షన్ సైతం బ్యాంకుల్లో వీరే జమ చేయాల్సి ఉంటుంది. ఆ పనీ వీరే చేయాలి. దీనికితోడు చెత్త పన్నులు వసూలు చేయాలి. ఈ భారంతో అర్బన్ ఉద్యోగులు ఒత్తిడికి లోనవుతున్నారు. చెత్త పన్ను వసూళ్లు, సమయపాలన లేని విధుల కారణంగా శానిటరీ కార్యదర్శులు విసుగెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నారని తెలుస్తోంది.

చిన్న పిల్లలకు 'సూపర్' స్పెషాలిటీ ఆసుపత్రి : ఈవో



ప్రజాశక్తి-తిరుపతి సిటి: టీటీడీ నిర్మిస్తున్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి దేశంలోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తయారవుతుందని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. అలిపిరి సమీపంలో నిర్మిస్తున్న ఈ ఆ సుపత్రి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరు గడువులోగా పూర్తి అయిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్మాణం కోసం సేకరించిన భూమిలో ఉన్న రుయా ఆసుపత్రి క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్స వార్డును పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణం వేగంగా పూర్తి చేయాల్సివున్నందువల్ల ఈ వార్డును తాత్కాలికంగా మరో చోటికి తరలించాలని రుయా అధికారులకు సూచించారు. స్థలం గుర్తించి కొత్త భవనం నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈవో టీటీడీ అధికారులను ఆదేశించారు. పనులు జరుగు తున్న తీరుపై ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్‌లో ఆసుపత్రిని ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఈ ఆసుపత్రిలో ఇప్పటి వరకు 1450 గుండె ఆపరేషన్లు నిర్వహించి పిల్లలకు కొత్త జీవితం ప్రసాదించి నట్లు చెప్పారు. అలాగే జీవన్ దాన్ కింద నాలుగు గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో సదా భార్గవి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ లక్ష్మణమూర్తి, చిన్న పిల్లల గుండె చికిత్సల ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ భరత్, ఈఈ కష్ణారెడ్డి, రుయా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ రవిప్రభు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన పోలీసులపై వేటు తప్పదు : ఎస్‌పి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: 'జగనన్నకు చెబుదాం'లో వచ్చే ఫిర్యాదులకు ప్రాధా న్యత ఇచ్చి వెంటనే పరిష్కరించి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని చంద్రగిరి, రేణిగుంట, పుత్తూరు, దిశా డిఎస్పీలు, సిఐలతో పోలీస్ అతిథి గహం కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ గంజాయి, బెల్ట్ షాప్, నాటు సారా, జూదం, కోడి పందాలు మెదలగు వాటిపై సమగ్రమైన సమాచా రాన్ని సేకరించి చర్యలు తీసుకోవాలన్నారు. తన దగ్గర ఆధారాలు ఉన్నా యని, మీరు స్పందించకుంటే తానే రంగంలోకి దిగాల్సి ఉంటుందన్నారు. రిమాండ్ అవుతున్న ముద్దాయిలు వెంటనే బెయిల్ పై బయటకు వచ్చేస్తున్నారని, అలా కాకుండా కనీసం రిమాండ్ ఉన్నన్ని రోజులైనా జైల్లో ఉండేలాగా సంబంధిత పత్రాలను కోర్టు వారికి రిమాండ్ సమయంలోనే సమర్పించి నియంత్రిం చాలని పోలీస్ స్టేషన్ల హౌస్ ఆఫీసర్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, డీఎస్పీలు గిరిధర్, యశ్వంత్, భవ్యకిషోర్, శ్రీనివాసరావు, కాటమరాజు, సిఐలు రామకష్ణ ఆచారి, చంద్రశేఖర్ పిల్లై పాల్గొన్నారు.

'విష్ణుశ్రీ'లో అధునాతన వైద్యం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ

పేద రోగులకు పెన్నిధిగా, ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజుతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కె. వెంకటముని తెలిపారు. స్థానిక లీలా మహల్- కరకంబాడి రోడ్డులోని మద్దిమాన్ల వద్దనున్న శ్రీరామనగర్లోని ఆ ఆసుపత్రి వద్ద ఆయన ప్రజా శక్తి'తో మాట్లాడుతూ విష్ణుశ్రీ మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలు కలిగి, అతి తక్కువ కాలంలో ప్రజా మన్న నలతో పేరు గడించిందన్నారు. విష్ణుశ్రీ హాస్పిటల్లో ముందు జాగ్రత్తతో గుండె పోటు నివారణకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. గుండెపోటుని ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని డాక్టర్ వెంక ట ముని పేర్కొన్నారు. గుండెజబ్బులకు తీసు కోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు. అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండెపోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ వివరాలకు పరీక్షలు చేయించిన తర్వాత, డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదన్నారు.

గుండెపోటు లక్షణాలు....

ఛాతి మధ్యలో అసౌకర్యంగా కూడిన ఒత్తిడి బరువు ఉన్నట్లుగాని, మెలి పెట్టినట్లుగాని నొప్పి ఉండవ చ్చు, ఇలా కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, వీపు నొప్పి, కడుపు పై భాగంలో నొప్పి, లోపలివైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటుకు దారితీస్తుం ది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంట నే దగ్గరలో ఉన్న హృద్రోగనిపుణు లను సంప్రదించి చికిత్స పొందా లి. తప్పకుండా మందులు వాడ డం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం త గ్గించుకోవడం, వ్యాయామం చేయ డం మొదలైనవి పాటించాలన్నారు.

డయాబెటిక్, బిపి...


ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు అధిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దీని వల్ల డయాబెటిక్(షుగర్), బిపి, థైరాయిడ్ సమస్యలు అధికం గా వస్తున్నాయన్నారు. ఇలాంటి వ్యాధులకు సైతం మా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో, నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యం అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టరు మీనాక్షిజైన్ ద్వారా స్త్రీల సమస్యలు, గర్భవతులుకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పల్లెల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి, ఉచిత మందు లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు వివరాలకు 95028 55357 నెంబరును సంప్రదించాలని కోరారు..

ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు, కూరగాయలు, కొవ్వు తక్కువగా ఉన్న పాల పదార్థాలు, పప్పుగింజలు, చేపలు బాగా తీసుకోవాలి. పండ్లు పీచు ఉన్నవి ఎక్కువగా తీసుకోవాలి.

మా ప్రత్యేకతలు:

బయోథీసియో మీటర్ (కాళ్ళలో స్పర్శను కనుగొనడానికి),



పెరిఫెరల్ వాస్కులర్ డాప్లర్ (కాళ్ళలో రక్త ప్రసరణను కనుగొనడానికి), నైకో కార్డ్ రీడర్, ఆటో అనలైజర్(అన్ని రకాల రక్త పరీక్షలకై కంప్యూటరైజడ్ ల్యాబ్, 12 లీడ్ 6 ఛానల్ ఇసిజి, బెడ్డు సౌకర్యం కలదు. డయాబెటిక్ ఫుట్‌కేర్ (కాలికి అయిన పుండ్లు, గాయాలు, తిమ్మర్లు, మంటలు, మేనేజ్‌మెంట్), ఒబిసిటి అధిక బరువు, లైంగిక సమస్యలకు శస్త్ర చికిత్సలు చేయబడును.

ప్రత్యేకతలు...: జనరల్ మెడిసన్ వైద్యసేవలు, ఎమర్జెన్సీ మెడిసిన్, క్రిటికల్ కేర్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, ఫిడియాట్రిక్, ఇఎన్‌టి, ల్యాపరోస్కోపి సర్జరి, యూరాలజి, న్యూరాలజి, క్లినికల్ కార్డియాలజీ, జనరల్ సర్జరీ, న్యూరో సర్జరీ, ప్లాస్టర్ సర్జరీ, ఫల్మనాలజీ, ల్యాపరోస్కోపిక్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఫిజియోథెరపీ, అనస్థీషియాలజి.

సీఐటీయూ సదస్సులు జయప్రదం చేయాలి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని సి.ఐ.టి.యు కార్యాలయంలో జులై 6, 7 తేదీల్లో జరుగనున్న సదస్సులను జయప్రదం చేయాలని.. కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొనాలని సీపీఎం నియోజకవర్గ సెంట్రల్ కార్యదర్శి జోగి శివకుమార్ కోరారు. మంగళవారం గూడూరు పట్టణంలోని సి.ఐ.టి.యు కార్యాలయంలో కార్మిక నాయకులు, కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ కార్మిక హక్కులను అణిచివేస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని ఎద్దేవా చేశారు. వర్క్‌షాప్‌లో కార్మికుల సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రతిఒక్కరూ సంఘటితమై బీజేపీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య, శేఖరాచారి, మధు, ఆర్.టి.సి నాయకులు వాసు, రమణయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, ఆశావర్కర్స్ నాయకులు ఉషా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోటేశ్వరరావు, కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ధర్నా



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పవర్‌లూమ్ వర్కర్లకు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, పవర్లూమ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వీరన్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పవర్లూమ్ కనుమరుగయ్యే పరిస్థితి నెలకొననుందని ఆవేదన వ్యక్తం చేశారు. 500 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఈ నాథ మునికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య, సిఐటియు నాయకులు పురుషోత్తం, శివ, వెంకటేష్, యాసిన్‌బాషా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ముంపు బాధితులను ఆదుకోవాలి



ప్రజాశక్తి-కేవీబీపురం: పోలవరం ప్రాజెక్టులో ముంపు బాధితులను ఆదుకోవాలని విజయవాడ వరకు జరిగే పోరు కేక యాత్రకు సంఘీభావంగా మంగళవారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేవీబీపురంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఇళ్లు, భూములు కోల్పోయిన గిరిజనులకు పునరావాసం ప్యాకేజీ ప్రకటించినా అమలు చేయలేదని వాపోయారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు శంకరయ్య, లక్ష్మయ్య, కన్నెమ్మ, మురుగేష్, వెంకటేశు,లక్ష్మయ్య, కళావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఎంఈవో మునిసుబ్రమణ్యం అన్నారు. మంగళవారం స్థానిక కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి గ్రామస్థులు.. విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం, నాడు-నేడు పనులను పర్యవేక్షించారు. సమావేశంలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మునెయ్య, ఉపాధ్యాయులు యువశ్రీ మురళీ, వేణుగోపాల్, సురేష్ బాబు, జగన్నాధం, లక్ష్మయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



ప్రజాశక్తి-కోట: శ్యామసుందరపురం కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో అదే కాలనీకి చెందిన హరిప్రసాద్ సతీమణి సంధ్య పుట్టినరోజు సందర్భంగా స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో సుమారు 200 మంది పేదలకు అన్నదానం చేపట్టారు.

జగనన్న సురక్ష సర్వే తనిఖీ



ప్రజాశక్తి- వడమాలపేట: ఎస్‌బీఆర్ పురం సచివాలయం పరిధిలో మంగళవారం జరుగుతున్న జగనన్న సురక్ష ఇంటింటా సర్వేని నియోజకవర్గ నోడల్ అధికారి, జిల్లా సెరికల్చర్ అధికారి గీతారాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష ప్రయోజనాలను వివరించారు. ఎంపీడీవో భానుమూర్తిరావు, శేఖర్, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, వీఆర్‌వో చక్రవర్తి, వాలంటీర్లు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే

దొరవారిసత్రం మండలాభివృద్ధి



ప్రజాశక్తి-దొరవారిసత్రం: అందరి సమిష్టి సహకారంతోనే దొరవారిసత్రం మండలాభివృద్ధి జరుగుతుందని.. ప్రతిఒక్కరూ ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయాలని ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత.. పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో అపరిశుభ్రంగా లేకుండా చూడాలని.. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తహశీల్దారు గోపిరెడ్డి మాట్లాడుతూ భూముల రీసర్వే, జగగన్న సురక్ష పథకాలపై వివరించారు. ఎంపీడీవో సింగయ్య మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని.. సమస్యలపై వచ్చే అర్జీ దారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు రూ.2 వేలు చొప్పున ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణయ్య ఏపీఎం పద్మావతి, ఏపీవో విజయభాస్కర్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి వితరణ



ప్రజాశక్తి-వడమాలపేట: ఎస్‌వీపురం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తల్లి ధనలక్ష్మి వర్ధంతి సందర్భంగా రూ.25 వేలు విలువైన నోటుపుస్తకాలు, విద్యాసామగ్రిని శ్రీనివాస వర్మ, యువశ్రీ అందించారు. ప్రధానోపాధ్యాయులు ప్రకాశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు ముందుకొచ్చి సహాయం చేయాలని, దాతల సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

1 నుంచి జగనన్న సురక్ష క్యాంపులు ప్రారంభం


ప్రజాశక్తి-సత్యవేడు: మండలంలో వచ్చేనెల ఒకటో తేదీ నుంచి జగనన్న సురక్ష క్యాంపులు ప్రారంభమవుతాయని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, గ్రామ వాలంటీర్లు సమిష్టిగా కృషి చేయాలన్నారు. జూలై 1న చెరివి, అలిమేలు మంగాపురం, 4న దాసుకుప్పం, ఆంబాకం, 6న ఇరుగుళం, ఆరూరు, 11న పీవీపురం, కాలమనా యుడుపేట, 13న రాజగోపాలపురం, కన్నావరం, 18న సత్యవేడు, మదనంబేడు, 20న సత్యవేడు, పెద్దఈటిపాకం, 25న సిరనంబూదూరు, సత్యవేడు, 27న సత్యవేడులో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఈద్గా మైదానాన్ని పరిశీలించిన కరుణాకర్‌రెడ్డి



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మంగళవారం తిరుపతి ఈద్గా మైదానాన్ని పరిశీలించారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించుకోవడానికి వీలుగా మెరుగైన సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈద్గా మైదానంలో పిల్లలతో కలిసి క్రికెట్ ఆడాడు. వారికి చాక్లెట్లు పంచిపెట్టి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. గతానికి పూర్తి భిన్నంగా, ఎన్ని వేలమంది ముస్లిం సోదరులైనా సరే ఇక్కడికి వచ్చి ప్రార్థనలు చేసుకోవటానికి అణువుగా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్‌కె బాబు, నగరపాలక సంస్థ కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, కోటూరు ఆంజనేయులు, ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

చతుర్వేద హవనం నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు



తిరుపతి సిటీ : జూన్ 29 నుండి జూలై 5 తేదీ వరకు టీటీడీ పరిపాలన భవనంలోని మైదానంలో శ్రీశ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీటీడీ తొలిసారి తిరుపతిలో ఈ కార్యక్రమం నిర్వహిచనుంది. మైదానాన్ని ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 32 మంది రుత్వికులు శాస్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

సంతానం లేని దంపతులకు చికిత్స

ప్రజాశక్తి-కోట: ఎన్టీఆర్ నగర్‌లోని జనతా క్లినిక్ సెంటర్‌లో సంతానం లేని దంపతులకు చికిత్సలు అందించనున్నట్లు జనతా క్లినిక్ సెంటర్ డాక్టర్ జగదీష్ అన్నారు. వైద్య కళానిధి పీజీ శంకర్ నాయుడు(కేరళ) స్థాపించిన పుత్ర పురకల్ ఆయుర్వేద వైద్య బందం ప్రస్తుతం కోట జనతా క్లినిక్ సెంటర్‌లో పురుషులు, స్త్రీల సంతాన సమస్యలు ఉన్నవారికి స్త్రీ నెలసరి సమస్యలు, మద్యంతో వ్యసనానికి గురైన ప్రతిఒక్కరికీ ఆయుర్వేద చికిత్స అందించబడుతుందని పేర్కొన్నారు. సంప్రదించాల్సిన వారు ఫోన్ నంబరు 9642414572, 9738577365 లను సంప్రదించాలని కోరారు.

ఉపాధి పనుల్లో అవినీతి జరిగితే చర్యలు

పీడీ శ్రీనివాస ప్రసాద్



ప్రజాశక్తి-గూడూరు రూరల్: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీలో జరిగిన అవినీతి తమ దష్టికి వచ్చిందని.. ఆ లోపాలను సరిదిద్దుకునేలా సక్రమంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అవినీతికి, అవకతవకలకు పాల్పడకుండా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం సామాజిక తనిఖీ బృందం తనిఖీలో జరిగిన అవినీతి వివరాలను, పనుల వివరాలను సభలో పంచాయతీల వారీగా చదివి వినిపించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ యామిని, ఎస్ఆర్‌పీ అవులయ్య, వేణుగోపాల్, ఏవో మురళీ, ఏపీవో గిరిబాబు, సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: విద్యార్థులకు పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలని.. విద్యతో పాటు పరిశ్రమలు స్థాపించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ వంకీ పెంచలయ్య అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో భారత్ ఆల్టర్నేటివ్ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ బాంబే వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఎనర్జీ ట్రాన్సిషన్ సమ్మిట్-23 నిర్వహించారు. దేశంలోని పలు కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన సమ్మిట్‌లో దాదాపు 30 కంపెనీలు పాల్గొన్నాయన్నారు. ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల నుండి స్టార్ట్ అప్ కంపెనీగా ప్రారంభమైన భారత్ ఆల్టర్నేటివ్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ బాంబే కేంద్రంగా దేశంలో ఐదు ప్రాంతాల్లో ప్రాజెక్టులు దిగ్విజయంగా పూర్తి చేసిందన్నారు. మూడు రకాల ఎలక్ట్రికల్ మోటార్ వెహికల్స్ విజయవంతంగా రూపొందించారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, హెచ్‌వోడీలు, ఏవో రామయ్య, విద్యార్థులు, పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

'ప్రణు'లో దంత సమస్యల పరిష్కారం







ప్రజాశక్తి-తిరుపతి సిటీ: సరికొత్త సాంకేతిక పరికరాలతో నాణ్యమైన వైద్యం అందిస్తూ దంతక్షయ నివారణకు 'ప్రణు' డెంటల్ హాస్పిటల్ చిరునామాగా నిలిచిందని ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు ప్రసాద్ ప్రతీత్ తెలిపారు. స్తానిక ఓల్డ్ మెటర్నటీ ఆసుపత్రి రోడ్డులోని ప్రణు దంత వైద్యశాలలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మనిషి సహజ సిద్ధమైన పళ్లను పదిలంగా చూసుకోవడానికి నేడు కొన్ని పద్ధతులను తప్పక పాటించాలన్నారు. నేడు పళ్ల అమరికలో నూతన టెక్నాలజీతో శాశ్వత అమరికలు చేయోచ్చన్నారు. కృత్రిమ దంతాలు అమరిక ఈనాటిది కాదనీ, ద్వాపర యుగంలోని మహాభారత సమయంలో శ్రీకృష్ణుడికి కర్ణుడు బంగారు పన్ను చేయించారని పురాణాలు చెబుతున్నాయన్నారు. క్లిప్‌ల స్థానంలో నేడు అనేక మార్పులు సంతరించుకుంటూ పింగాణి పళ్లను అమర్చే స్థాయికి ఎదిగామన్నారు.

సిబిసిటి విధానం ద్వారా...

సిబిసిటి విధానం ద్వారా రోగి దవడ ఎముకలు నిర్మాణాన్ని ఎక్స్‌రే తీసి పూర్తిస్థాయిలో అంచనా వేసుకుని తదనుగుణంగా ఇమ్‌ప్లాంట్‌ను అమర్చుతున్నామన్నారు. అమర్చిన ఇమ్‌ప్లాంట్‌పైన కృత్రిమ దంతాల ఏర్పాటుకు కాడ్ క్యామ విధానం, 3డి ప్రింటింగ్, 3డి మిల్లింగ్ లేజర్ విధానాల ద్వారా లోపాలు లేని దంతాలను తయారు చేస్తున్నామన్నారు. దంత వైద్యంలో రూట్ కెనాల్ ట్రిట్‌మెంట్ విధానంలో ఉపయోగించే పరికరాల్లో గొప్ప మార్పులు సంతరించుకున్నాయని తెలిపారు. ఎత్తు పళ్లను సరిచేయడంలో నోటిలో క్లిప్‌ల అవసరం లేకుండా క్లీన్ డైజర్స్ విధానం ద్వారా రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చికిత్సను చేసి, పళ్ల వరుసను సరిచేస్తున్నామన్నారు.

డెప్లోరిన్ పద్ధతి ద్వారా..

పళ్ల పరుసపై గారలు కడుతాయి. ముఖ్యంగా నీటిలో ప్లోరిన్ శాతం అధికంగా ఉండే అనంతపురం, నల్గొండ వంటి ప్రాంతాల్లో ప్రజలు ఈ సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలను పరిస్కారం కోసం డెప్లోరిన్ పద్ధతి ద్వారా నివారించవచ్చన్నారు. తమ ప్రణు దంత వైద్యశాలలో అనేక దంత సమస్యలు పరిష్కారం దొరుకుతుందన్నారు. సరికొత్త సాంకేతిక పరికరాలతో, అత్యాధునిక వైద్య పద్ధతిలో నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. అతి తక్కువ ఫీజుతో, అందరికి అందుబాటులో దంత వైద్యం లభిస్తుందన్నారు. వివరాలకు 900160981 ఫోన్ నెంబరను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



ప్రజాశక్తి - తిరుచానూరు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 474 ప్రభుత్వ జూనియర్, కెజిబివి, మోడల్ స్కూల్స్ ఉండగా అందులో 210 కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ లేకపోవడం వలన వాటిలో విద్యాబోధన సక్రమంగా జరగడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో 2,560 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకుండా ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్లతో కాలం గడిపేస్తోందని, తక్షణమే వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పాఠ్యపుస్తకాలు ముద్రించి ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి ఇప్పటి వరకు కనీసం ఇండెంట్‌ను కూడా పెట్టకపోవడంతో జూనియర్ కళాశాలలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 77 ను తీసుకొచ్చి ప్రయివేటు విద్యాసంస్థల్లో ఎంఏ, ఎమ్మెస్సీ, ఎం.టెక్, ఎంఫార్మసీ లాంటి కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ (విద్యా దీవెన) స్కాలర్షిప్ (వసతి దీవెన) ఎత్తివేశారని, ఆ పథకాలను యధావిధిగా అర్హులైన ప్రతి పేదవిద్యార్థికీ అమలు చేయాలన్నారు. అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.రవి, ఉపాధ్యక్షుడు అక్బర్, తేజ, నాయకులు అశోక్, పథ్వి, సునీల్ నాయక్, రాహుల్, శివ పాల్గొన్నారు.

ఇసుకాసురుల భరతం పడతాం

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్




ప్రజాశక్తి - చిట్టమూరు

'టిడిపి అధికారంలోకి రాగానే ఇసుకాసురుల భరతం పడతాం' అని యువనేత నారా లోకేష్ ఉద్ఘాటించారు. అడ్డగోలుగా నదులలో ఇసుక తవ్వకాలు తవ్వి తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. తీరప్రాంత ప్రజలు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 138వ రోజు పాదయాత్ర మంగళవారం గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరు మండలం గునపాటిపాలెంలోకి ప్రవేశించింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాశం సునీల్‌కుమార్, మండల కన్వీనర్ కిషోర్‌నాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్‌కు అపూర్వ స్వాగతం లభించింది. క్రేన్ సాయంతో భారీ పూలమాల వేశారు. డ్రోన్ సాయంతో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం గుణపాటిపాలెం మీదుగా పెళ్లకూరు, తిమ్మారెడ్డి వాగు, ఎల్లసిరి, తాడివేడు క్రాస్ రోడ్డు వద్ద రాత్రి విడిది చేయనున్నారు. కొత్తగుంట రోడ్డుషోలో నారా లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఇసుక దాహంతో లక్షలాది ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టారన్నారు. ఆక్వా రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహాలు అందించి ఆదుకుంటామన్నారు. దోబీలకు దోబీఘాట్ నిర్మిస్తామని, చేపల వేటలో గిరిజనులకూ అవకాశం కల్పిస్తామన్నారు. కలుజు సప్లై ఛానల్ వద్ద వంతెన నిర్మాణం చేపడతామన్నారు. తాడిమేడు క్రాస్ రోడ్డు వద్ద మత్స్యకారులతో మాటామంతీలో పాల్గొన్నారు. ఆంధ్ర, తమిళనాడు మత్స్యకారుల మధ్య గొడవలు జరుగుతుంటే సూళ్లూరుపేట నియోజకవర్గ ఎంఎల్ఏ దగ్గరకు పోతే వారిని వీధికుక్కలతో పోల్చారని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పూడిక తీసి రెడీ చేస్తామని హామీ ఇచ్చారు. వాకాడు బీసీ కాలనీలో బీసీ సామాజికవర్గంతో భేటీ అయ్యి, సెల్ఫీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు భద్రత 'టాటా ఏఐఏ ఇన్సూరెన్స్'

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ప్రముఖ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్స్యూరెన్స్ పిల్లల భవిష్యత్తుకు భద్రతను ఇస్తోందని ఆ సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ గిరీష్ కల్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థ వినూత్నరీతిలో డిజిటల్ ప్రచారంలో భాగంగా ప్రత్యేక డిజిటల్ చిత్రాన్ని రూపొందించామన్నారు. కుటుంబంలోని ప్రియమైనవారికి బాధ్యతాయుతమైన ప్రదాతగా ఉండటంలో కీలకమైన భాగంగా ఉంటూనే, ఆర్థిక సదుపాయం ప్రాముఖ్యతను ప్రచార చిత్రం నొక్కి చెబుతుందన్నారు. ఫారెస్ట్ ఫిల్మ్స్ అభివద్ధి చేసి, నిర్మించిన ఈ చిత్రంలో తండ్రి పాత్రలో భారతదేశం అత్యంత డిమాండ్ ఉన్న నటులలో ఒకరైన రజత్ కపూర్ నటించారని తెలిపారు. ఒక తండ్రి తన పిల్లలు రక్షించబడటానికి, బాగా చూసుకోవడానికి ఎన్నో నిశ్శబ్ద త్యాగాలు చేస్తాడు. అందుకే అతను మన మొదటి సూపర్ హీరో, ఈ చిత్రాన్ని ప్రతిరోజూ, ముఖ్యంగా ఫాదర్స్ డే సందర్భంగా ప్రేక్షకులు బాగా ఆదరిస్తారని ఫారెస్ట్ ఫిల్మ్స్ నమ్ముతుంది" అని అన్నారు.

వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



తిరుపతి సిటీ: శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం శ్రీవారి మెట్టు సమీపంలో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయురాలి మృతి



ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిలకావారికండ్రిగ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న దినమణి (61) అనే ఉపాధ్యాయురాలు మంగళవారం అనారోగ్యంతో మతి చెందారు. ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. అయినా ఫలితం దక్కలేదు. దినమణి మతిపై తొట్టంబేడు మండల విద్యాశాఖాధికారిణి భారతి, పలువురు ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.